[illegible]

# కల కళ్లు

రచన

"ఆంధ్రావర్డ్సువర్తు"–"కథకచక్రవర్తి"

శ్రీ కవికొండల వేంకటరావు B. A., B. L.,

ప్రకాశకులు

కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్,

సంస్కృతాంధ్ర బుక్‌డిపో [స్థా. 1882] రాజమండ్రి.

12
A 942

# శరత్ నవలలు

| | | |
|---|---|---|
| శ్రీకాంత | నీలకంఠం | 7-50 |
| [illegible]హనులు | ,, | 6-00 |
| [illegible] | ,, | 6-00 |
| [illegible] | ,, | 6-00 |
| [illegible]శ్న | ,, | 6-00 |
| [illegible] | ,, | 4-00 |
| గృహదహనం | ,, | 5-00 |
| అరక్షణీయ | ,, | 1-25 |
| వాగ్దానం | లక్ష్మణస్వామి | 3-00 |
| పల్లెజీవనం | ,, | 2-00 |
| విప్రదాస్ | ,, | 4-00 |
| చంద్రనాథ్ | ,, | 1-50 |
| స్వామి | ,, | 1-00 |
| పరిణీత | ,, | 1-00 |
| బడీబహన్ | ,, | 0-75 |
| నళిని | ,, | 0-75 |
| సుమతి | కాపాలి | 0-75 |
| బిందుగారబ్బాయి | ,, | 1-00 |
| దేవదాసు | తీర్థులు ఎం. ఏ. | 1-50 |
| అనుపమాదేవి | ,, | 1-00 |
| దుర్గేశనందిని | (బకింబాబురచనలు) | 3-00 |
| ఆనందమఠం | ,, | 2-50 |
| దేవీచౌదరాణి | ,, | 2-00 |
| కపాలకుండల | ,, | 1-50 |
| మాధవీకంకణం | (రా. దత్) | 3-00 |

కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్,
సంస్కృతాంధ్ర బుక్‌డిపో (స్థా. 1882) రాజమంద్రి.

# కల - కళ

కవికొండల సాహిత్యం

పంచమ కుసుమం

# కల - కళ్లు

కథా నిలయం
942
శ్రీకాకుళం

రచన

'ఆంధ్రా వర్డ్స్‌వర్తు' – 'కథకచక్రవర్తి'

శ్రీ కవికొండల వేంకటరావు B. A., B. L.,

ప్రకాశకులు

**కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్,**

సంస్కృతాంధ్ర బుక్‌డిపో [స్థా 1882] రాజమండ్రి.

సర్వస్వామ్యములు
గ్రంథప్రకాశకులవి
ప్రథమ సంస్కరణ
1 అక్టోబర్ 1960
అచ్చు : రాజేశ్వరి ప్రెస్
రాజమహేంద్రవరం

ముఖచిత్రం
—* యమ్. రాజాజి *—
రామారావు స్కూల్ ఆఫ్ ఆర్ట్సు
ప్రిన్సిపాల్ :::: రాజమండ్రి.

మూల్యం 7-50

# కల - కళ్లు

"ఒక పార్కులోనికి వెళ్ళినాను. ఆపార్కులోనుండి ఒక మేడ చూచినాను. ఆ మేడలోంచి యీ పార్కులోకి చెట్లకు వచ్చేలా నీరు పడుతోంది. నేను పార్కు గేటు తీసుకొని లోపలకు వెళ్ళి ఆ నీళ్ల త్రొక్కుతూ పడిపోకుండా పూవుల్ని ఆసరాగా పట్టుకుంటూ డ్యాన్సు చేస్తూ ఉన్నాను. అంతలో ఒకబ్బాయి కనిపించి "ఈ పార్కులో పాముంది. దాన్ని చంపితేనేగాని అవలకు వెళ్ళకూడదు" అని పార్కు గేటు మూసివేసినాడు. "నేను మా ఇంటికి వెళ్ళిపోవాలి" అన్నాను. "అయితే పాము చావు చూచి మరీ వెళ్ల" అన్నాడు.

"ఆ అబ్బాయిని "చావు అంటే?" అని అడిగాను. అడిగేసరికి ఆ అబ్బాయి ఒక దుడ్డుకర్ర అమాంతంగా ఆ పార్కులోని ఒక చెట్టునుండి విఱిచి, తన చేతపట్టి, నా నెత్తినేసి కొట్టబోయాడు—ఎంచక్కా పాపిడీ అదీ తీసుకువెళ్ళానేమో నేను పార్కులోకి—ఆ అబ్బాయి కర్రెత్తి ఎప్పుడైతే నా నెత్తిమీద దెబ్బ కొట్టబోయాడో, నేను భయపడి కళ్లు తెరచివేశాను."

ఇలా చెల్లెలు చిన్న పిల్ల చెప్పే కలను వింతగావింటూ, అన్న "కల్లో కళ్లు తెరిచావా? కల పోయి కళ్లు తెరిచావా?" అని అడిగాడు. పిల్ల ఆలోచనలోపడి "కల పోయి కళ్ళు తెరిచినావా? కళ్లు తెరవడం కూడా కల్లో జరిగిందా? అనా నీ ప్రశ్న!" అని అడిగింది. "మరే" అన్నాడు అన్న.

"అదే తెలియడం లేదు నాకు! అంది చెల్లెలు. "తెలిసికో ఇప్పుడు ఇదివరకు తెలియకపోతే! కళ్ళు తెరవడమంటే కల పోవడం అన్న మాట" అన్నాడు అన్న. "కలపోవడం అంటే?" అంది చెల్లెలు. "అంటే కల చచ్చిపోయింది" అన్నమాట అన్నాడు అన్న. "పాము చావలేదు. పార్కులో మొక్కలు చావలేదు. మొక్కల మొదట నీరు చావలేదు ఆ అబ్బాయి అబ్బాయిలాగే ఉన్నాడు, ఎత్తిన కఱ్ఱ నా నెత్తిమీద పడలేదు. నేనూ ఆలాగే ఉన్నాను. ఇవన్నీ ఉండి కల పోయిందీ అంటే నేను నమ్మను. నేను నా కళ్ళుకూడా కలలోనే తెరిచాను. ఇప్పుడేమంటావు?" అని చెల్లెలు కళ్ళు మూసుకుంది. "కల చావలేదంటాను" అన్నాడు అన్న. చెల్లెలు కళ్లు తెరిచి "ఇప్పుడో?" అంది. "కల చచ్చిపోయింది" అన్నాడు అన్న. "నేను కల్లో కళ్లు తెరవడం చేస్తూవున్నాను. నీవు కల చచ్చి పోయింది అంటున్నావు" అంది చెల్లెలు. అన్న జవాబు చెప్ప లేక పోయినాడు. "నాది మెలకువలో కల. దానికి చావంటూ లేదు" అంది చెల్లెలు.

(చిన్న పిల్లల మధ్య జరిగిన సంభాషణపై ఆధారపడి వ్రాసిన కథ.)

.... .... .... .... ....

## నాయనమ్మ బైబిలు

"'మేరీ' వో 'గ్రే' వో ఆ పిల్ల
పేరు నాకిప్పుడు బాగా జ్ఞాపకం
రావడంలేదు, ఆ, జ్ఞాపకం వచ్చింది, 'మేరీ' కాదు. 'గ్రే' కాదు. 'ల్యూసీ' ఆమె పేరు 'ల్యూసీగ్రే' కూడా అయితే

అయి యుండవచ్చును, ఏది ఏమైనా "మేరీ" మాత్రం కాదు ఆ పిల్ల పేరు. ఇఁక "మేరీ" అని తొల్తనే యేల తట్టవలెనని యందురేమో ఆమె కన్య. కన్యాత్వం మూర్తీభవించియున్న యామె నా భావవీధిని "మేరీ"గా తట్టితే తట్టియుండఁ గూడదూ?" అని జాన్ తన స్నేహితుఁడైన జాకెబ్‌తో వ్యాఖ్యాన పూర్వకమైన ప్రసంగ మొకదానినెత్తినాడు. జాకెబ్ చిన్న చిరునవ్వు మాత్రం నవ్వి యూఁకున్నాడు. ఆ నవ్వు తన వ్యాఖ్యానమునకు పూర్వపక్షమా సిద్ధాంతమా అన్న యోచనమే లేకుండా జాన్ తన ధోరణి నింకా విడువక "చూచేవో లేదో? ఆమె బహుసరళ. మహా చక్కఁంది. ఆమె యిప్పుడు చన్నపురిలో నుపాధ్యాయినీ బోధనాభ్యాస శాలలో శిక్ష నందుచున్నది. వేసంగి సెలవుల కిచ్చుటకుఁ దప్పక వచ్చెదనని నా కుత్తరము వ్రాసినది. నీకుఁ జూడ నభ్యంతరం లేకుంటే యిదిగో ఉత్తరం చూడవచ్చును." అని యొకానొక లేఖను జాన్ జాకెబ్బుకు అందిచ్చినాడు.

జాకెబ్ ఉత్తరం చూస్తూ యున్నాడు. జాన్ దిక్కులు పరకాయిస్తూ వున్నాడు.

సంధ్యెలిడత, పడమటి దిఙ్మండలము పారాణిరంగలమి కొన్నట్లుగా వుంది. దానిని గడిగివేసి నల్లని కాఱుచీకటి అనే జోడును తొడిగిద్దామా అన్నట్లు పెద్ద కాలువ తూర్పునుండి పడమట కొకవాలునే ముమ్మరంగా నీరెగదట్టి ప్రవహిస్తూవుంది. కాలవ గట్లనే చెట్లు రొట్టపోసుకు మూసుకున్నాయి. అందు ముఖ్యముగా చింతచెట్లు దిరిసెనచెట్లు మఱీ చిక్కగా చీకట్లు క్రమ్మేటంత దట్టంగా వ్యాపించుకొని యొక దిక్కున అనతి

దూరంలో కానవస్తున్నాయి. ఆ చెట్ల అందం ఏమిటంటే— ఆకు ఆకు విస్తీర్ణత చాలా తక్కువ. చింతాకును సామెతగా గూడా చెప్పడం కద్దు. దిరిసెనాకన్నా అంతే. కాని చెట్టంతా ఆకోసుకుని యున్నప్పుడు చూస్తిమా, చింతచెట్టైనా సరే, దిరిసెన చెట్టైనా సరే, మఱిక పయి యాకసం కనపడనియ్యవు. మామిడిచెట్టు గుండా చూడవచ్చును. జువ్వి చెట్టునందే దృక్కులు దేల్చొచ్చు. రావిచెట్టు సరే చెప్పక్కర్లేదు. దానికదే సాటవ. గాలి కొత్తిగిల్లు చున్నాయి నీ ఆకులు అంటే, చూడు నా అవకాశమని తఱిమి చెప్పినట్లు ధ్వనిచేస్తుంది కూడాను. కాని చింతచెట్టూ దిరిసెనచెట్టూ మాత్రం—వర్షం వచ్చినప్పుడు సయితం—వేనిక్రిందా ఎక్కడా నిలువపంచ దొఱకని ఆలూ ఆబోతులూ తమ క్రింద నిలిచి ఈడూజోడూ మన్నించుకో వచ్చు నన్నంత సమాచ్ఛాదనం గల్పిస్తూ ఏర్పాటుగా బాపిస్తూ వుంటాయి. అందుచే జాన్ దృక్కులు ఆ చెట్లకేసి ఆకృష్టి నరిగి సురిగి పోవుచున్న వన్న ఆశ్చర్యం లేదు. నలుదిక్కులూ పరికిస్తూ పరికిస్తూ జాన్ దృక్కులు చింతచెట్లూ దిరిసెనచెట్లూ మఱీ దట్టంగా కమ్ముకొని పోయాయన్న ఒకానొకాయిక్క అని పైని గేటాయించిన అయ్యిక్కనే యాగిపోయినవి.

ఆసావకాశం కనిపెట్టి జాకెబ్, తనచేతికి జాన్ ఇచ్చిన ఉత్తరం తన జేబులో చొప్పించుకొని, మఱొకటి తీసి, లోలో జదువుకొన్నట్లే చదువుకొని, చివర వ్రాలు దగ్గరకు వచ్చినట్లే వచ్చి, చదవడం ఆపినట్లే ఆపి, జాన్‌ను బుజంమీద తట్టి, "జాన్ ! ఎటుచూస్తున్నావు ? ఆ చెట్లకేశా ? ఇదిగో ఇక్కడ వ్రాలుచేసియుందే ?" అని యుత్తరం మడిచి పేరు మాత్రం

కనబడేటట్టు కనబఱిచి "ల్యూసీగ్రే! పేరు రాక తల్లడిల్లి పోయావేమిటి అలా ?" అన్నాడు. "అయితే 'మేరీ' కాదన్న మాటే" అన్నాడు జాన్. "మేరీకాదు, గ్రేకాదు, ల్యూసీగ్రే" అన్నాడు జాకెబ్. "అలైతే నా యుత్తరం నాకియ్యి. నీకు జూపించడం వల్ల ఒక్కటి నిర్ధారణ అయింది. ఆమె ల్యూసీగ్రే అని." అని యని జాకెబ్ యొక్క చేతిలో వున్న వుత్తరం తటాలున లాక్కొని తన జేబులో కుక్కివేసి కొన్నాడు జాన్.

జాకెబ్ ఓ విధంగా నిశ్చేష్టుడై నిశ్చేష్టయే చేష్టా అన్నట్లు జాన్నును ఆకర్షించుకొన్నాడు. "ఏమిటా వెర్రిచూపు ?" అని జాన్ జాకెబ్ను నడిగినాడు. జాకెబ్ కొంచెం కన్నులు జీవురించుకుని "నా యుత్తరం నీవు దొంగచాటుగా లాక్కొని బందిపోటుగా దీసికొని నీ జేబులో పెట్టుకోవడం మర్యాదకా" దన్నాడు. జాన్ ఆ మాత్రానికే మతాబు కాల్చేరకం మనిషికాడు. జబరదస్తీచేస్తే లొంగేవాడు కాడు. బుజ్జగించాలి. నీఅంతవాడు లేడనాలి. జాకెబ్ మొగం కందిపోతూంది. జాన్ పకపకా నవ్వుతూ "నా యుత్తరం నాకివ్వవోయ్. నీ యుత్తరం నీకిస్తా" నన్నాడు. జాకెబ్ మాటాడలేక మాఱుచేయలేక తన జేబులోనికి దొంగచాటుగా జొప్పించిన జాన్ వుత్తరం జాన్కు ఇచ్చి, జాన్ తన చేతిలోనుండి లాక్కొన్న తన యుత్తరాన్ని తాను తిరిగి జాన్నుండి తీసికొన్నాడు. తీసికొంటూ "చూచుకో నీయుత్తరం అదేనా ? అదేనా ? అని జాన్ను అడిగినాడు. జాన్ నవ్వుతూ "అవును. ఆమె పేరు మేరీ; మేరీ అనే సంతకం చేసింది. ఇదే ఆ యుత్తరం" అన్నాడు చూచుకుంటూ "మఱి 'మేరీకాదు' అని తొల్త నిర్ధారణగా మాట్లాడినావు. నీవేదో కిల్లాడీ

చేస్తున్నావు. జాగ్రత్త!" అని తన తర్జనితో ఝుడిపించి గిరుక్కున మడమలమీద తిరిగి తనదారిని తాను చేతబెత్తం త్రిప్పికొంటూ వెళ్ళిపోయినాడు జాకెబ్, జాన్ వొంటిగా నున్నాడు.

జాకెబ్ చేతినుండి తటాలున వుత్తరం లాక్కుని తన జేబులో పెట్టివేసికునే లోపున అతని కళ్లెలా చూడగలిగాయో ఆ యుత్తరంలోని రెండుసంగతులు చూడగల్గినయి. ఒకటి— తన యుత్తరంలోని "మేరీ" అనే సంతకం జాకబ్ ఉత్తరం లోని "ల్యూసీగ్రే" అనే సంతకం ఒకరుచేసిన సంతకమే అన్నది, రెండోది, జాకెబ్‌ను కలుసుకోని ల్యూసీగ్రే సంతో షంగా మైకల్‌మస్ సెలవులు గడుపుతానని వ్రాయడం—

ఆ రెండు విషయాల్ని గుఱించి జాన్ తాను ఒంటిగా నున్నా ఒంటిగా లేడన్నంత బిగ్గఱగా స్వగతం ప్రారంభించి నాడు. "నా కుత్తరం వ్రాస్తూ "ల్యూసీగ్రే" అని సంతకంజేసి పంపవలసిందంటే,—"వద్దు. అది నా నిజమైన పేరుకాదు. నీ కెందుకు మేరీ అని సంతకంచేసి పంపుతాను. కాని నాపేరు మేరీ అని మాత్రం ఎక్కడా వెల్లడిచేయకు. ఇంతకూ మేరీ అని సంతకం చేసినా ల్యూసీగ్రే అని సంతకం చేసినా, రెండు సంతకాలు నే చేయవలసినవేగా—" అని చాకచక్యంగా జవాబు చెప్పి, జాకెబ్బుకు వ్రాసిన వుత్తరంలోన ల్యూసీగ్రే అని ఎట్లా వ్రాలిడి పంపించింది? మఱిన్నీ నాతో సంతోషంగా గడపడానికి వేసంగి సెలవులదాకా తీరికగనక జాకెబ్‌తో గడపడానికి మైకల్ మాస్ సెలవులే పనికి వచ్చినవా?" అంటూ అట్టైయనుకుంటూ చింతచెట్లు, దిరిసెనచెట్లు దట్టంగా బలిసియుండి యదివఱకు తన

చూపులు చిక్కుకున్న ఆతావువైపునకు తలొంచుకు నడుస్తు న్నాడు. నడుస్తూ నడుస్తూ ఆ తావు చేరేసరికి ఒకస్త్రీ అతని కెదురై గబుక్కున అతని నొసలెత్తి, జాన్! ఏమిటి మహా ఆలోచిస్తు వున్నావు? నా యీరాక నీకాశ్చర్యం గొలుపుతూ వుందాయేమి? ఆలాకళ్ళల్లో కంట చూస్తున్నావు! సుదినం! మహాసుదినం! అంది. అన్న ఆమెకు జాన్ తిరిగి సుదినం సెప్పి నీవు నాకు వ్రాయడంలో వేసంగి సెలవులవఱకూ గాని రావల్లపడదని వ్రాస్తివి. ఇప్పు డేలా వస్తివి? ఆశ్చర్యంగా నున్నది. నీకు కొత్తగా ఱెక్కలు వచ్చినవా?" అని ఆమెను "ల్యూసీ" అని పిలవడానికి "మేరీ" అని పిలవడానికికూడా తోచక అర్థోక్తిగా ఊఱకొన్నాడు. ఊఱకొని మఱోనిమిషానికి "ఈ కాలవెట్లు దాటి రాగల్గితి!" వన్నాడు. అంతే ఆస్త్రీ "అదిగో ఆ బల్లకట్టుమీదనుండి—నీక్కనబడలే? ఇంకా? అవిగో ఆ బాతులు—ఆ బాతులుపైని బల్లకట్టు—" అని తెల్లని బాతులగుంపు చూపింది. జాన్ "అవును. అవును, ఎంత తెల్లగానున్నవి! అవి వీ వెనకాలనే యీ వైపునకు వచ్చు చున్నట్లున్నాయి. ఎన్నవి? ఒకటి, రెండు, మూడు,—అన్నీ ఆరు—" అని ఏదో కబుర్లల్లోకి దింపే యెత్తుగా పలుకు సూచించినాడు.

ఆ స్త్రీ యొకింతసే పూరకుంది. ఊఱకొని నేనొక వుత్తరం మా నాయనమ్మకు ఈ రోజు సాయంకాలానికి వస్తు వున్నానని వ్రాసినాను. రేపు గుడిలో ప్రార్థనకు వుంటానని వ్రాసినాను. నీ కామె చెప్పలేదూ?" అని అడిగింది, "నాతో చెప్పమని నీవాయుత్తరంలో వ్రాసినావా!" అన్నాడు. జాన్

"లేదు. ఈ రావడం మా నాయనమ్మకోసమే. ఎప్పుడూ శనివార మాదివారములలో వచ్చేసెయ్యమని నాకు ఆమె హుకుం. అందులో నీకోసమని వచ్చేటట్టు కనబడేలాగు ఎలావ్రాస్తాను, నీతో చెప్పమని? మఱిన్నీ నీకు వేసంగి సెలవుల్లో అగపిస్తానని ఆమె నెట్లా నీతో—నేసీరోజున వస్తువున్నానని తెలుపుడు జేయమని వ్రాస్తాను? ఉత్తరా లెంతమందికి వ్రాసినా పరస్పర విరుద్ధంగా వుండకూడదు.—అయితే నీవిప్పుడు మాయింటికి వెళ్ళడంలేదా? మునపటిలాగు తఱుచూ?" అని ఆమె అడిగింది. "నీవు మొన్నపట్నం వెళ్ళినప్పట్నుంచి నేను వెళ్ళడం లేదు. కాని నీవు చదువుకునేదానివి ఆ కిటికీదగ్గఱ దీపం పెట్టుకు మీ నాయనమ్మ యేదో చదువుతూనే వుంటుంది. బైబిల్నుండి, రస్తాకంటా వినిపిస్తూ కనిపిస్తూ వుంటుంది. ఆ దీపం అదీచూచి మీ నాయనమ్మ క్షేమంగానే వుంది, లోపలికి వెళ్ళే దేమిటి అని చక్కాపోతూ వుంటాను. అయితే యిలాచూడు, మీ నాయనమ్మకు వ్రాసిన వుత్తరంలో ఏమని సంతకంచేసినావు? మేరీవా? ల్యూసీవా?" అని ప్రశ్నించినాడు జాన్. "ఏం?" అని తర్కించింది స్త్రీ. "కాదు...." అన్నాడు జాన్. స్త్రీ అంది "ల్యూసీ మేరీ" అని. జాన్ వెంటనే పెద్ద నవ్వునవ్వి "బలే! నాకు వ్రాసిన వుత్తరంలో మేరీ అనా? మీ నాయనమ్మకు వ్రాసిన వుత్తరంలో ల్యూసీ మేరీ అనా? మరొకరికి మరొకరికి వ్రాసిన వుత్తరంలో ల్యూసీగ్రే అనా?" అని చిత్రంగా అడిగాడు. "మరొకరికంటే" అంది, సారం నొక్కుకుని ఆ చక్కంది. "జాకెబ్బుకు, జాకెబ్బుకు నీక్కనిపించియుండలే వాడిప్పుడు ఆలా పొయ్యేడు గాబోసు." అని అన్నాడు. జాన్

ఓ విధంగా గంతేసి, పంట్లాం తొడిగిన తన కాళ్ళు రెండూ ఎడంగా పెట్టి “టష్! ఏమైనా మాట్లాడితే అర్థముండాలి. నేనతని వ్రాసింది మైకల్‌మాస్ సెలవుల్లో కలుసుకుంటానని ఇప్పుడెలా చూడగలనని నీ యూహ?” అంది చమత్కారంగా జవ్వని. “ఉహూ అన్నాడు జాన్.” “గాలి చల్లగా వీచుతూ వుంది. ఇచ్చోపచ్చిక కాలికి మచ్చికగానుంది. కూర్చుందాం కాసేపు?” అంది ఆపె. ఆ ముక్కతోటి జాన్ నిజంగా తానే స్త్రీకొఱకైతే వేసంగి సెలవుల్లో గాని చూడడం గలుగదే అని యోజిస్తు తలవంచుకు నడుస్తు అందాకా వచ్చియున్నాడో ఆ స్త్రీయే తనకెదురై తనను గలుసుకొని ఆ క్షణమందే తన కపారమైన కులుకుతెచ్చి పెడుతూందని చెప్పి మనోవాక్కాయ కర్మభిః నమ్మి “ప్రియతమా! ఇక్కడా? ఎక్కుడుమచ్చిక? అక్కడా ఎక్కుడుమచ్చిక? ఎక్కడకూర్చుందాం?” అని ఆపసరిక బలిసిన తావునం దొకించుక మంచి చెడ్డ లందులోనే యెంచి లేతడాలు కొత్తపచ్చికపై దాను కూర్చుంటూ తన పక్కనే ఆమెను కూర్చుండబెట్టుకుని, ఆమె చేయి తన తొడ మీదికి దీసికొని తనచేతి నామెచేతిలోనునిచి ఒకవిధమగు కర గ్రహణం మాదిరి బెనచి యిరువురి చేగుత్తుల మొత్తమును తన తొడమీద తాళంగా ఉంచికొనుచూ జాన్ సంగీతమో యీల రూపంగా వెలలింప ప్రారంభించేడు.

ప్రక్కను టిలువ తన రెండుకాళ్ళూ చాపి రెండవచేతను దూరంగా వడివచ్చుచున్న బాతుల్ని పిలుచుచుండెను.

జాన్ ఈలేస్తూ వేస్తూ తన ప్రియురాలియొక్క చాపిన కాళ్ళకేసిచూస్తూ, “నీవు జోడూ అవీ మీ యింటివద్ద విడిచి

వచ్చితివా చన్నపట్నం వెళ్ళినప్పట్నుంచీ తొడగడం మానే సేసేవా ?" అన్నాడు. "జోళ్ళూ అవీ, మెయిలుకు పైపై పోవడం తొందరలో, వసతిగృహంలోనే విడిచిపెట్టి ఈలాగే నిన్న సాయంత్రం అక్కడ పొగబండెక్కి ఈ సాయంత్రం ఇక్కడకు తిన్నగా నీకడకొచ్చినాను. అయినా తిరిగి రేపు సాయంత్రానికి వెళ్ళేదానికి జోడూ మేజోడూ లగాంలన్నీ ఎందుకు ?—" అంది ఆబిడ.

"అయితే మీ నాయనమ్మ నింకాచూడలేదు ?" అన్నాడు జాన్. "లేదు ఇల్లు తాళం వేసికొని యెక్కడికో పోతుందీ గంటప్పుడు. వెళ్ళినా యింటివద్ద వుండదుగదా అని తిన్నగా నీ విలా షికారొచ్చి వుంటావని నిన్ను కలుసుకుందాం అని వచ్చేను" అంది. "మీ నాయనమ్మ పొయ్యేదెక్కడికీ గంటప్పుడు నీకు నెలాఖరుకు డబ్బు పంపాలనో నీవ్వస్తే నీకు ఇచ్చిపంపడానికనో కుట్టిన లేసు అల్లికుంటే అమ్ముకోడానికి పోతుంది." అన్నాడు జాన్. అని యింకానన్నాడు "అయితే రేపు గుడికి ప్రార్థనకొచ్చి, ఆలాగే తిరిగి వెళ్ళిపోతావు ? మఱీ వేఱే పని లేదూ ?" అన్నాడు.

"రాత్రి నాయనమ్మ చేతవంట తినడమో ?" అంది.

"తిని ?"—అన్నాడు జాన్.

"తినేమిటి ?" అంది కుఱ్ఱతనంగా కోమలి నవ్వుతూ.—

జాన్ గట్టిగా ఆ జవ్వనియొక్క చెయ్యి ఆదినే తన జేతనుంట మఱోవిధంగా బెసక్కుండా పైకెత్తి చటక్కున విప్పి యఱచేయి ముద్దుపెట్టుకున్నాడు. పెట్టుకుంటూ దించి "ఇక్కడి పెట్టిన ముద్దు అక్కడప్పుడే చిహ్నముగా ఏర్పడి

పోయింది చూడు" అని ఆమె బుజాన్ని కనబడుతూ వున్న టీకాలమచ్చల నునుపునే కితకిత గొల్పినట్టు రాచినాడు. ఆపె రవంత సిగ్గుగొన్నదై ఆ మచ్చల నా సమయాన్ని కప్పి పుచ్చుకో నెంచింది కాని, నవనాగరికపు మిక్కిలి పొట్టిచేతులగాను దొడిగిం దౌట వల్లగాకపోయింది. ఆమె హృదయం తటాయించినట్లై ఊపి. లోపలికి పడేసుకుందేమో, పైనుండవలసిన వేలుడు చిట్టి గడియారం—పొట్టిగొలుసు, సూది అన్నిటితో కలిసి—మెడ పట్టీఅంచే గౌను బోరవెలితిని లోనికిబడి టిక్‌టిక్‌మని లోగుట్టుగా గుండె యులివులెక్కించడం ప్రారంభించింది. చాచుకొని జోడూ మేజోడూ లేక నిజపుష్టి నునుశోభ, నందాకను పచ్చికపై నాని యుండిన రెండుకాళ్ళూతమంతకించి దుత్కించితా లయినాయి. ఏదైనా కాస్తంత ఎవ్వరికైనా సందుకనిపెట్టడం తలంపున్నాగానీ చీకటిపడింది. అక్కడికీ తెల్లబాతులజంట ఒకటి గుంపునుండి విడివడి వారివైపు వెలుగుపట్టేటట్లు దరికెక్కాయి. కాని ఆ తెలుపు వారి హృదయాంతరముల నేమైనా వెలుగు గొల్పె నేమో గాని బాహ్యావరణమందు నిష్ప్రయోజనమే అయింది. లేకపోతే "ఆడుదానికేం సిగ్గూ" అని నివ్వెర మెచ్చుకొని యుండదు ఏదైనా?—అంతా నీరవరహస్యం. అంతా నిబిడీకృత నీలాంధకారం.

ఆ రహస్యం నుండి ఆ నీలాంధకారంనుండి వారిని లేప గల్గిం దోకేక, అది సృష్టిది కాదు. మనిషిది—"మారెమ్మా! మారెమ్మా!" ముసలిదాని కేక. "ఎవరది?" అన్నాడు జాన్. వనిత "నన్నేమో? నాయనమ్మ పిలుస్తోంది. నేనీ యూరు వచ్చినట్లు పొరుగునమ్మి చెప్పియుంటుంది. నేనీలా షికార్రావడం

ఇరుగ నమ్మి చెప్పియుంటుంది. నాపేరు మేరీ. మేరీ అని పిలవ లేక మారెమ్మ అని పెద్ద గొంతెత్తుకు పిలుస్తోంది. పూర్వకాలపు మనిషి. దానికి మతముచ్చు కొన్నప్పు డెంతటి తెలివో యిప్పుడూ అంతే తెలివి. ఒక మతం పేరు కింకోమతం పేరుచ్చరిస్తుంది. మనం లేదామా ? మంచి నిసి ! మంచి నిసి !" అంటూ తాను లేచి జాన్‌ను లేవదీసింది. జాన్ లేస్తూ దానికి క్రొత్త మతం తెలివుంటే మన యీ స్వయంవరం ఇలా పాడు చేస్తుందా ? మారెమ్మా వెఱ్ఱికూకెట్టి—అయితే మతం పుచ్చుకో నప్పటి నీ పేరు మారెమ్మా ఏమిటి ?" అన్నాడు జాన్. "అవును. స్నానమప్పటి పేరు గ్రే ఇక్కడున్నన్నాళ్ళూ లేసు కుట్టడంవల్ల లేసీ—జాకెబ్బు వుత్తరంలో ల్యూసీగ్రే నీవుత్త రంలో మేరీ—నాయనమ్మ వుత్తరంలో ల్యూసీ మేరీ" అని చదువుతూ ఈవలగట్టుకు తీసికొనివచ్చి "జాన్ ! మంచి నిసి !" అంది చెలువ. జాన్ తిరిగి "మంచినిసి" నుచ్చరింపబోయి యప్పటికప్పుడు తోచి పయికివచ్చిందగుట "వచ్చినదానవు రానే వచ్చినావు. మనం రేపు గుడిలో ఎందుకు పెండ్లి చేసికో కూడదు ?" అన్నాడు. "ఆ మాటిప్పుడు నేను చెప్పజాల. కాని రాత్రి భోజనంచేసి మా యింటికివస్తువా మా నాయనమ్మ బైబిల్‌మీద చెయ్యేసి నిన్నే పెండ్లాడుతానని మాటియ్యగలను; అది చాలదూ ? ప్రియమైన జాన్ ! అది చాలదూ ? వేఱే గుడిలో పెళ్ళికావాలా ! ప్రియమైన జాన్ !" అంటూ మఱో సారి "మంచినిసి ! ప్రస్తుతమ్మట్టుకు మంచినిసి !" అంది. జాన్ ! "ప్రస్తుతమ్మట్టుకు మంచినిసి ?—" అనిచెప్పి వెనక్కి వెనక్కి చూస్తూ దవ్వైదవ్వు కానట్లున్నాడు. మనుమరాలు తన

నాయనమ్మకు సుదినం చెప్పింది. ముసిలి అవ్వ ఓ చేతిలో బైబిలు పుటలనడుమ వ్రేళ్ల ఆనవాలుగా—వుంచుకొని, రెండో చేత్తో "హరికెనులాంతరు" చ్చుకొని, చదువుతూ చదువుతూ మనమరాలింకను రాలేదేంచెప్మా అని బయల్దేజినట్టు బయల్దేజింది. బయలుదేరి వచ్చి మనమరాల్ని కావిలించుకొని యింటికి వెళ్ళుతూంది. జాన్ దూరాన్నుంచి ముసిలమ్మ చేతిలోని బైబిలు చూచినట్లుగా కన్నెకయింది, కన్య బైబిలుకేసి చూసింది. బైబిలు కన్య హృదయానికి తగులుతూ వుంది తాను ముసిలిదాని చేతుల్లో యిఱుక్కని నడుస్తూంటే. కన్య హృదయం వెంటనే అంది. "జాన్ నిన్నే పెండ్లాడుతాను. అని యిప్పుడే వాగ్దానం యీ బైబిలు ప్రమాణంగా చేస్తువున్నాను. వెనక్కి తిరిగి చూస్తూ నడవకు—" అని. జాన్ వినేయుంటాడు ఆ వాగ్దానం. వెనక్కి మఱి చూడకుండా వెళ్ళిపోయినాడు.

ముసిలి అవ్వ మనమరాలితో అంటూంది. అప్పుడే— "నేనిప్పుడే జాకెబ్బు ఇంటికి వెళ్ళి వచ్చినాను. నీవతనికి వ్రాసిన వుత్తరం చూచినాను. నీవు మైకల్‌మాస్ సెలవుల్లో వస్తావనీ అప్పట్లోనైనా నీతో వివాహ మతనికి కుదుర్చు" మని నన్నడిగాడు. ఆలాగే ఈ రేత్రికి వస్తుంది, ఆలోచించి చెప్తాను అన్నాను" అంది. నీతో ఆలోచించి చెప్తానన్నానే కాని నీవు అతణ్ణి వివాహం గావాలి సుమా! అని అధికారపు టుద్ధతి సూచించింది. పిల్ల సన్నసన్నంగా అంటోంది. "నేనప్పుడే జాన్‌ను వివాహమైనాను." "ఎప్పుడు?" "ఇప్పుడే!" "ఎక్కడ?" "ఇక్కడే!" "గుడిలేదే యిక్కడ?" "నీ బైబిలు నాగుండె కాన్చి వివాహమైనా నింతకు పూర్వ

క్షణము." "ముమ్మాటికీ ?" "ముమ్మాటికీ, సత్యము! సత్యము ! సత్యము !"

నాయనమ్మ వెంటనే తన మనమరాల్ని దగ్గుకొంటూ దగ్గఱకు తీసికొని "బిడ్డా ! నీకు నా బైబిల్ మీ దంత, నమ్మకం వుందని వినేదానికంటె నాకు వేఱొక్కటి ప్రియంగాదు. నాకు వేఱొక్కటి యీ జగత్తునందు ప్రియంగాదు. జాన్‌ను నీవు వివాహ మైతివని యీ రాత్రే ప్రకటించివేస్తా" అని అంది. "జాన్ ఈ రాత్రి మనింటికి వస్తాడు" అంది పడుచు. "అతనికి సుస్వాగతం చెప్పి నా సంతోషమంతా వెలిబుచ్చతా" నంది ముసిల్ది. "బిడ్డా ! నా బైబిల్ మీదంత నమ్మకమున్నదని వినేదానికంటె వేఱొక్కటి ప్రియంగాదు. నాకు వేఱొక్కటి యీ జగత్తునందు ప్రియంగాదు" అంది మరోసారి ఆ నాయనమ్మ.

నాటిరాత్రి జాన్‌కు మేరీకి హాయిగా నిదురపట్టింది నాయనమ్మ నట్టింట పంచపావురాల గూడుదగ్గఱ నాయనమ్మకూ నిద్దరపట్టింది. తెల్లాఱి మేల్కొని "రాత్రిల్లా ఒక్కకలగా గడచి పోయింది మన" కని యువతీయువకు లనుకున్నారేమో గాని, వృద్ధురాలినిద్రనేకలా కలచినట్టు తోచదు. రాత్రిపగలూకూడా ఆమె కట్టెదుట, మనమరాలూ మనమడూ, చెట్లూచేమలూ అన్నీ వి త్తెంగాను స త్తెంగాను కట్టేసినట్టయిపోయినాయి తన నట్టింట. "బిడ్డా ! నిన్ను పెంచి తరించాను. తల్లిదండ్రులు చిన్నప్పుడే పోయిన నిన్ను జిందనాడకుండా పెద్దదాన్నిజేసి ధన్యురాల నైనాను. సత్యం గ్రహించేవు" అని అనుకొంది మళ్ళీ తెల్లాతే ముందోసారి ఆ యవ్వ.

.... .... .... .... ....